సమస్యలు పరిష్కరించాలి

- 70 శాతం పూర్తయిన ఎస్ఎన్‌డీపీ పనులు
- అందుబాటులోకి వస్తే తప్పనున్న తిప్పలు
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జీహెచ్ఎంపీ చీఫ్ ఇంజినీర్ జియాఉద్దీన్ చాంబర్‌లో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అధికారులు

ఎల్బీనగర్, జూన్ 15: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను పరిష్కారం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజినీర్ జియాఉద్దీన్ చాంబర్‌లో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సమస్యలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ పనులు సత్వలితాలు ఇవ్వడంతో.. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. 70 శాతం ఎస్ఎన్‌డీపీ పనులు ఎల్బీనగర్ నియోజకవర్గంలో పూర్తయ్యాయని, మిగిలిన 30 శాతం పనులు కూడా పూర్తి చేస్తే ముంపు సమస్య నుంచి విముక్తి కలుగుతుందని అన్నారు. న్యూ గడ్డిఅన్నారంలో వరదనీటి కాలువ సమస్యను పరిష్కారం చేయాల్సి ఉందని, పక్క నియోజకవర్గంలోని ఐఎస్ సదన్ నుంచి వచ్చే నూతన డ్రెయిన్ నిర్మాణంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్యను పూర్తిగా తొలగించేందుకు నూతన డ్రెయిన్స్‌ను పూర్తి చేయాలన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని పవన్‌పురికాలనీ నుంచి కేకేగార్డెన్స్ వరకు, పిండి పుల్లారెడ్డి కమాన్ నుంచి ద్వారకా తిరుమల కాలనీ, వెంకటరమణ కాలనీ నుంచి సాగర్ రింగ్‌రోడ్డు జంక్షన్ వరకు ట్రంక్‌లైన్ నిర్మాణం చేయాలని, మన్సూరాబాద్ డివిజన్‌లోని సహారా, హిమపురి కాలనీ మీదుగా మన్సూరాబాద్ వీకర్‌సెక్షన్ కాలనీ మీదుగా డబుల్ బెడ్‌రూంల వద్ద ఉన్న ట్రంక్‌లైన్‌లో కలపాలని, చంపాపేట డివిజన్‌లోని సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్ వెనుక నుంచి ఉదయ్‌నగర్ కాలనీ మీదుగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేయడం జరిగిందని, ఇంకా కొంత మేర పనులు మిగిలి ఉన్నాయని ఈ పనులను వెంటనే పూర్తి చేస్తే పరిసర కాలనీవాసులకు మేలు చేయినట్లు అవుతారని ఎమ్మెల్యే సూచించారు. ఈ విషయంలో చీఫ్ ఇంజినీర్ జియాఉద్దీన్ మాట్లాడుతూ.. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రతిపాదించిన అన్ని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, కార్తిక్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు సత్యం చారి, శ్రీనివాస్ నాయక్, రవి ముదిరాజ్ పలు కాలనీల వాసులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎస్ ఎల్‌వోసీని అందజేస్తున్న మధుయాష్కీగౌడ్ తదితరులు

సీఎం సహాయనిధి ఎల్ఓసీ అందజేత

వనస్థలిపురం, జూన్ 15: నరాల బలహీనతతో బాధపడుతున్న మహిళకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్ శనివారం సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని అందజేశారు. వనస్థలిపురం డివిజన్ శ్రీకృష్ణ నగర్ కాలనీకి చెందిన మంగమ్మ కొన్నాళ్లుగా నరాల బలహీనతతో బాధపడుతోంది. చికిత్సకోసం ఆర్థిక స్థోమత సహకరించలేదు. దీంతో మధుయాష్కీ సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరకాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు రూ.2.50లక్షలకు ఎల్‌వోసీ మంజూరయ్యింది. ఆ చెక్కును బాధితురాలి కుమారుడు గణేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. ఆ డబ్బులను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని బాగుచేసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు, బుడ్డ సత్యనారాయణ, లింగా కిశోర్‌గౌడ్, బద్దుల వేణుగోపాల్ యాదవ్, చెన్నగోని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు పంపిణీ

శంకేశ్వరబజార్‌లోని హనాఫియా మసీదు కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌కు ప్లాస్టిక్ కవర్లను అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి తదితరులు

సైదాబాద్, జూన్ 15 : బక్రీద్ పండుగ సందర్భంగా కుర్బానీ, జంతువుల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా గార్బేజ్ ప్లాస్టిక్ కవర్లను మసీదు కమిటీలకు సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ అందజేశారు. శనివారం డివిజన్ పరిధిలోని హనాఫియా మసీదు, ఖుబ్బా మసీదు, బిలాల్ మసీదు, ఖాద్రియా మసీదు కమిటీ ప్రతినిధులకు ప్లాస్టిక్ కవర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేయకుండా మసీదు కమిటీ ప్రతినిధులు ఇంటింటికీ గార్బేజ్ కవర్లను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనాఫియా మసీదు కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

భట్టికి శుభాకాంక్షలు



కందుకూరు, జూన్ 15 : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి.. అదే విధంగా మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నూతన నియామకం

ఆర్కేపురం, జూన్ 15 : కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్కేపురం డివిజన్‌కు చెందిన తమలపాకుల హర్షలత నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు.

నాణ్యతతో పనులు చేయాలి

వనస్థలిపురం, జూన్ 15: కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. శ్రీరమణ కాలనీ ఫేజ్-2లో సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కాలనీవాసులు పనులను పర్యవేక్షణ చేయాలని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హేమునాయక్, బిక్కునాయక్, మమత, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేడి మల్లికార్జున్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Estd 1991
RAGHUNATHA
HIGH SCHOOL
(Recognised by the Govt. of T.S.)
Chaitanyapuri, Hyderabad - 60. Ph: 24040103
The management & staff congratulate the successful students of SSC 2023-24

No. of Students got CGPA 10

I- Lang (Telugu)	II-Lang (Hindi)	III-Lang (English)	Mathematics	Science	Social Studies
10	18	8	8	5	10

10
Chintala Hruthika
2423104860

Unique Features:
- Dedicated and efficient Faculty
- Ideal accommodation
- Individual Attention
- Discipline & Morals
- Transport Facility
- Lab & Library
- G.K. & Spoken English
- Play Ground Facility
- Ample Co-curricular activities
- Computer Education
- Reasonable fee

ADMISSIONS ARE OPEN - Headmistress

ఏరియా దవాఖానకు అత్యాధునిక వైద్య పరికరాలు

సైదాబాద్, జూన్ 15 : మలక్‌పేట ఏరియా దవాఖానకు అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలు సమకూర్చుతున్నట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. శనివారం మలక్‌పేట ఎం.ఎన్. ఏరియా దవాఖానలో జరిగిన ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సమీక్షాసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి వైద్యులు కృషి చేయాలని చెప్పారు. రోగులకు అత్యాధునిక సాంకేతిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సీ-ఏఆర్ఎం మిషన్‌ను, ఫిజియోథెరపీ విభాగంలో రోగుల కోసం షార్ట్‌వేవ్ డయాథెర్మీ యంత్రాల కొనుగోలుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి, అనుమతి ఇచ్చారు. సీ-ఏఆర్ఎం మిషన్‌తో ఆర్థొపెడిక్ రోగులకు మెరుగైన శస్త్రచికిత్స(ఆపరేషన్)లు చేసేందుకు ఎంతోగాను ఉపయోగపడుతుందన్నారు. వైద్యం కోసం దవాఖానకు వచ్చే రోగులను వైద్య పరీక్షల పేరుతో బయటకు పంపించవద్దని, అవసరమైన వైద్య పరీక్షలన్నీ ఇక్కడే చేయాలని.. వసతులు లేకుంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని మంజూరు చేయిస్తానని తెలిపారు. దవాఖాన పైకప్పు లీకేజీలు, మరుగుదొడ్ల మరమ్మతులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రోగులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో వైద్య సేవలను అందించే లక్ష్యంతో పనిచేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఏరియా దవాఖాన అభివృద్ధి సొసైటీ ప్రతినిధులు, దవాఖాన పర్యవేక్షణాధికారి డాక్టర్ త్రిలోక్ శ్యామ్, ఆఫీస్ సూపరింటెండెంట్ కరుణాకర్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట ఎం.ఎన్. ఏరియా దవాఖాన అభివృద్ధి సొసైటీ సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

ఎక్కోని కుంటను పరిశీలిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ రఘుకుమార్ తదితరులు

కాలనీల్లో పర్యటించిన మేయర్, కమిషనర్

బడంగ్‌పేట, జూన్ 15: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ అదిత్య నగర్‌లోని ఎక్కోని కుంటను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ రఘుకుమార్, డీఈ యాదయ్య తదితరులు పరిశీలించారు. కాలనీల్లో జరుగుతున్న హెచ్ఎండీఏ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుంట మరమ్మతు పనులు త్వరగా పూర్తి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మిరెడ్డి, శంకర్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

పూజలు చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

ఎల్బీనగర్, జూన్ 15: కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వారణాసి వంశీ, మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంతుల సురేందర్‌రెడ్డి తదితరులు ఈటల రాజేందర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ సురేందర్ యాదవ్, కళ్లెం నవజీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

ఆర్కేపురం, జూన్ 15 : ఆర్కేపురం డివిజన్ సౌభాగ్యపురం కాలనీలోని అలివేలుమంగ పద్మావతి గోదా సమేత వేంకటేవ్వర స్వామి దేవాలయంలో త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్‌గుప్తా, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కోశాధికారి ఎంఆర్‌కే.మూర్తి, కాలనీ సెక్రటరీ బి.నరసింహారెడ్డి, కృష్ణమూర్తి, కిరణ్, రఘు, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్, విప్లవ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా సచివాలయంలో శనివారం ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపున్న టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్, తదితరులు. - సైదాబాద్, జూన్ 15

కల్లు తాగటానికి వెళ్లిన వృద్ధుడు అదృశ్యం

లింగయ్యగౌడ్ (ఫైల్)

సైదాబాద్, జూన్ 15 : కల్లు తాగటానికి వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివశంకర్ కథనం ప్రకారం.. సైదాబాద్ పూసలబస్తీకి చెందిన ఉయ్యాల లింగయ్య గౌడ్ (75) కల్లు దుకాణంలో పనిచేస్తాడు. ఎన్నికల ఫలితాలు వెల్లువడిన రోజు ఈనెల 4న కల్లు దుకాణం మూసివేయడంతో, ఇతర ప్రాంతంలో కల్లు తాగటానికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యానికి.. ఆర్థిక సాయం

కందుకూరు, జూన్ 15: ఎల్బీనగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతుల కూతురు బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోందని.. దాతలు సాయం చేయాలని కోరారు. దీంతో విషయం తెలుసుకున్న అగర్‌మియగూడ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, యూత్ సభ్యులు నరేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, వెంకటేశ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్, దేవేందర్, దినేశ్ శనివారం చిన్నారి తల్లిదండ్రులకు రూ.20వేల ఆర్థిక సాయం చేశారు.

ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర అభినందనీయం

హయత్‌నగర్ డిపో మేనేజర్ విజయ్

ఉత్తమ సిబ్బందికి అవార్డును అందజేస్తున్న డిపో మేనేజర్ విజయ్

హయత్‌నగర్, జూన్ 15: ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర అభినందనీయమని హయత్‌నగర్ డిపో-1 మేనేజర్ జలగం విజయ్ కొనియాడారు. శనివారం హయత్‌నగర్ డిపో-1లో సంస్థకు అత్యధికంగా ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లకు, ఇందన పొదుపు చేసిన డ్రైవర్లకు, బస్సుల నిర్వహణలో ఉత్తమ సిబ్బంది కరుణ, ఉదయశ్రీ, స్వరూప, పద్మావతి, యాదమ్మ, బాలరాజు, భాస్కర్ ప్రగతి చక్ర అవార్డ్సును అందజేశారు. అనంతరం ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. సంస్థ డైరెక్టర్ సజ్జనార్ లక్షే లక్ష్యం చాలెంజ్‌లో భాగంగా రోజుకు అధికంగా రూ.లక్ష సాధనలో భాగంగా హయత్‌నగర్ డిపో-1 చాలెంజ్‌ను అధిగమించి లాభాల బాటలో నడుస్తుందని తెలిపారు. ఇందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెలలో ప్రతి మంగళవారం, గురువారం, శుక్రవారం ఉద్యోగుల పిల్లల్లో కళా నైపుణ్యాన్ని వెలికితీయుటకు సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో సహాయ మేనేజర్లు విజయ కుమారి, శ్యామ్ సుందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరికుంటలో గుర్రపుడెక్క తొలగింపు...

హయత్‌నగర్, జూన్ 15: ఇటీవల కురుస్తున్న వర్షాలకు హయత్‌నగర్ డివిజన్‌లోని కుమ్మరికుంట గుర్రపు డెక్క, చెత్తాచెదారంతో నిండిపోయింది. స్థానికంగా పరిశీలించిన హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఎంటమాలజీ సిబ్బందితో కుమ్మరికుంట పరిసర ప్రాంతాలను శనివారం పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల ఈగలు, దోమలు పెరిగి రోగాలు విజృంభించే ప్రమాదముందని తెలిపారు. ఆయన వెంటా ఎంటమాలజీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కుమ్మరికుంటలో గుర్రపు డెక్క తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

సైదాబాద్, జూన్ 15 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు రేణుక ముదిరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **VEJALLA VENKATA MURALI KALYAN VARMA S/o Srinivasulu** purchasing **Acs.6.37 Guntas** of Agricultural land in **Sy.Nos.94, 95 & 96** at MANSANPALLY Village, Maheswaram Mandal, Ranga Reddy District from (1) **KARNATI MANOHAR** S/o late Chandraiah (2) **KARNATI CHANDRAKANTH** S/o Manohar residents of H.No:4-15, Maheswaram Village & Mandal Ranga Reddy District (3) **SHREYA INFRA** office at Indu Fortune Fields, Kukatpally, Hyderabad **represented by B.SUBASH** who claims to be the sole and absolute owners of the aforesaid property under proper documentation. Any person(s) or financial institutions having any sort of claim, right, title and interest in the property cited supra can contact the undersigned with documentary proof in support of their claim within seven days from the date of publication of this notice. After the expiry of the said period my client would be completing the transaction. Any claim made thereafter would not be binding on my client.

Sd/-
V. V. SAMBASIVA RAO, Advocate,
Flat No.103, Nirvana Apartments,Pavani Estates Complex,
Khairatabad,Hyderabad – 500 004.
Tel.No.23313927 & 9849457089

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు, జూన్ 15 : ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సరిత కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడానికి దేవ్లా, వెంకటేశ్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. గృహజ్యోతితో పాటు ఆరు గ్యారెంటీల అమలకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకంలో 200యూనిట్ల వచ్చిన వారికి ఉచిత కరెంట్ అమలు కాని వ్యక్తులు ఉంటే తిరిగి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుకోవాలని ఆమె కోరారు.

గృహజ్యోతి దరఖాస్తును స్వీకరిస్తున్న వెంకటేశ్

సమస్యల పరిష్కారానికి కృషి

మన్సూరాబాద్, జూన్ 15: ఇటీవల నూతనంగా ఎన్నికైన మన్సూరాబాద్ డివిజన్ లెక్చరర్స్‌కాలనీ కార్యవర్గసభ్యులు శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క రవీందర్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గసభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నక్క రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధిలో నూతన కార్యవర్గం భాగస్వామ్యం కావాలన్నారు. కాలనీ అధ్యక్షుడు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదగోని రవికుమార్‌గౌడ్, భీమిడి వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి చింతపల్లి కృష్ణయ్య, కార్యవర్గసభ్యులు వనం సుదర్శన్, కొన్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఆర్.స్వామిగౌడ్, ఎన్. సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

జంతువధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

హయత్‌నగర్, జూన్ 15: జంతువధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ డిమాండ్ చేశారు. హైకోర్టు, పోలీసు శాఖకు గోవుల తరలింపును అడ్డుకోవాలని ఆదేశించిన సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హయత్‌నగర్ సీఐ జి.రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, సీనియర్ నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, సాయి కిరణ్, అరుణ్, పిట్టల మహేశ్, కురేశ్, అభిలాశ్, రాకేశ్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ప్రైవేట్ టీచర్ ఆత్మహత్య

హయత్‌నగర్, జూన్ 15: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ ప్రైవేట్ టీచర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ నగర్ కాలనీలో రూపావత్ స్వప్న(20), భర్త పున్న దంపతులకు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వప్న స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ సంస్థలో టీచర్‌గా పనిచేస్తుంది. గత కొన్ని రోజులుగా భార్యభర్తలిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. పెద్దలు ఇరువురికి నచ్చజెప్పి స్వప్నను భర్త వద్ద వదిలేసి వెళ్లిపోయారు. శనివారం సాయంత్రం ఇంటికి వచ్చిన స్వప్న గదిలోని ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న సీఐ జి.రామకృష్ణ, సిబ్బందితో వెళ్లి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఇటీవల జరిగిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన తీన్మార్ మల్లన్నను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న కర్మన్‌ఘాట్ మాధవనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్, నాయకులు నోముల రవీందర్ గౌడ్, మెట్టు వెంకట్‌రెడ్డి, నవీన్‌కుర్మ, తదితరులు. - చంపాపేట, జూన్ 15